# Press clippings of CSR Programme at Kapra ZPHS appeared on 25.6.2015



## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యార్థులు ప్రతిభ కనబర్చాలి

### కాప్రా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు బ్యాగులు, నీటిబాటిళ్లు పంపిణీ

కాప్రా, జూన్ 24: ప్రభుత్వపాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు ప్రైవేటుపాఠశాలల విద్యార్థులకు ధీటుగా చదువుల్లో ప్రతిభకనబర్చాలని దేశంలో ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ ఈసీఐఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.సుధాకర్ అన్నారు. ఈసీఐఎల్ సంస్థ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా బుధవారం కాప్రా సర్కిల్‌లోని కాప్రా జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో చదివే పేద విద్యార్థులందరికీ స్కూలు బ్యాగులు, నీటి బాటిళ్లను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్, ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్తరామారావులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఈసీఐఎల్ సీఎండీ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వరంగ సంస్థ అయిన ఈసీఐఎల్ ప్రతి ఏటా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సంస్థ లాభాల్లో కొంత శాతాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకోసం ఖర్చు చేస్తుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోని పేదలు చదివే పాఠశాలల్లో మౌలిక వసతులకోసం రూ. లక్షలు వెచ్చించడం జరిగిందన్నారు. గత ఏడాది వివిధ పాఠశాలల్లో అదనపు గదులు, హాళ్లు, టాయిలెట్ల నిర్మాణం, బెంచీలు తదితర వసతులకోసం రూ. 2.35కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. ఈసీఐఎల్ కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులను సద్వినియోగం చేసుకొని పేద విద్యార్థులు చదువుల్లో ఉన్నతంగా రాణించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రతిభకనబర్చినపుడే ఈసీఐఎల్ చేస్తున్న కృషికి సార్థకత లభిస్తుందని అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పేద విద్యార్థులు చదివే పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకోసం ఈసీఐఎల్ చేస్తున్న కృషిని కొనియాడారు. ముమ్ముందు సేవలను మరింత విస్తృతం చేయాలని కోరారు. ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈసీఐఎల్ చేపడ్తున్న కార్యక్రమాలను గమనించి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు మళ్లుతున్నారని అన్నారు. కాప్రా మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు మాట్లాడారు. ఈ ఏడాది ఇంగ్లీషుమాధ్యమంలో చేరేందుకు చాలామంది విద్యార్థులు వచ్చారనీ, ముమ్ముందు పదవతరగతిలో మంచి ఫలితాలు సాధిస్తామని పాఠశాల హెడ్మాస్టర్ శ్రీశైలం హామీ ఇచ్చారు. సమావేశంలో సంస్థ ఉన్నతాధికారులు ఈసీఐఎల్ డైరెక్టర్ పర్సనల్ వీఎస్‌బీ బాబు, సీఎస్ఆర్ కోఆర్డినేటర్ మోహన్‌రావు, శ్రీధర్, ప్రసాద్, రఫీక్,యాదగిరిరావు, అశోక్ వి.రావు యూనియన్ నాయకులు రాజేశ్వర్‌రావు, భాస్కర్‌రెడ్డి, మురళీ, డాక్టర్ వేణుబాబు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



బ్యాగులు పంపిణీ చేస్తున్న సీఎండీ పి.సుధాకర్, ఎమ్మెల్యే ప్రభాకర్, ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డి

**బాలకోటేశ్వర్‌రావుకు ఘన సన్మానం...**

ఈసీఐఎల్ డిప్యూటీజనరల్ మేనేజర్‌గా, సీఎస్ఆర్ కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహించి గతనెలాఖరున పదవీ విరమణ చేసిన బాలకోటేశ్వర్‌రావును ఉప్పల్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, హెడ్మాస్టర్ శ్రీశైలంలు జిల్లాపరిషత్ పాఠశాలలో ఘనంగా సన్మానించారు.

**Namaste Telangana**



బ్యాగులను అందజేస్తున్న ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**కాప్రా, న్యూస్‌టుడే:** కాప్రాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఈసీఐఎల్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్యాగులు, నీళ్ల బాటిళ్లను అందజేసింది. ఈసీఐఎల్ సీఎండీ పి.సుధాకర్, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 6,300 మందికి వీటిని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కొత్త రామారావు, ఈసీఐఎల్ అధికారులు బాబు, మోహన్‌రావు, బాలకోటేశ్వరావు, ప్రసాద్, హెచ్ఎం శ్రీశైలం పాల్గొన్నారు.

**Eenadu**

# సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు కదిలిన ఈసీఐఎల్

కాప్రా: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం ద్వారా ఈసీఐఎల్ సంస్థ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తుందని ఆ సంస్థ ఎండీ అండ్ చైర్మన్ పి.సుధాకర్ అన్నారు. ఈసీఐఎల్ సంస్థ సీఎస్ఆర్ స్కీంలో భాగంగా బుధవారం కాప్రాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటపల్లి జనార్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్, జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సీఎస్ఆర్ లో భాగంగా ఈసీఐఎల్ సంస్థ గత ఏడాది 17 ప్రభుత్వ పాఠశాలల్లో రూ.2-35 కోట్ల నిధులను వెచ్చించి అదనపు గదులు, మరుగుదొడ్లు, కంప్యూటర్ ల్యాబ్స్ వంటి సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం 6300 స్కూల్ బ్యాగ్‌లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈసీఐఎల్ ఎండీ అండ్ చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ త్వరలో తాము దత్తత తీసుకున్న 17 పాఠశాలల్లో వాటర్ ప్లాంట్స్‌ను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, ఈసీఐఎల్ డైరెక్టర్ (పర్సనల్) వి.ఎస్.బి.బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



**కాప్రా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్, ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డి, ఈసీఐఎల్ అధికారులు**

**Saakshi**



ईसीआईएल की ओर से सामाजिक दायित्व के तहत कापरा स्थित ज़िला परिषद हाई स्कूल के विद्यार्थियों में स्कूल बैग एवं वॉटर बॉटल वितरित करते हुए अध्यक्ष एवं प्रबंध निदेशक पी. सुधाकर। साथ में उप्पल विधायक एन.वी.एस.एस. प्रभाकर, एमएलसी के. जनार्धन रेड्डी, कापरा के पूर्व पार्षद रामाराव, ईसीआईएल के निदेशक (कार्मिक) वी.एस.बी. बाबू।

**Hindi Milap**